## యేసు ఆదర్శ వివాహమును గూర్చి ఎక్కడ పేర్కన్నాడు?

**Key Term**
**Reference Point**
**Jesus looked to *"the beginning!"***

ప్రారంభము నుండి హీబ్రూ బైబిలులో ఆదర్శ వివాహమును గూర్చి నీకు ఎక్కడైనా చక్కటి ఉదహరణ కనబడుతుందా? అబ్రహాము -శారా, యాకోబు - లేయా / రాహేలు / బిల్హా / జిల్పా ;దావీదు - బత్షెబా ; సొలోమోను - 700 ? లేఖనాలలో ఉత్తమమైన వివాహమును గూర్చి మనము ఎక్కడ కనుగొనగలము? మోషే అనుమతించిన పరిత్యాగపత్రికను గూర్చి పరిసయ్యులు యేసును ప్రశ్నించినప్పుడు ఆయన ఈ విధంగా ఆర్భాటించాడు:

> 'సృజించినవాడు ఆదినుండి వారిని పురుషునిగాను స్త్రీనిగాను సృజించెననియు, ఇందు నిమిత్తము పురుషుడు తల్లిదండ్రులను విడిచి తన భార్యను హత్తుకొనును, వారిద్దరును ఏక శరీరముగా వుందురని చెప్పెననియు మీరు చదువలేదా? కాబట్టి వారికను ఇద్దరుకాక ఏకశరీరముగా ఉన్నారు గనుక దేవుడు జతపరచినవారిని మనుష్యుడు వేరుపరచకూడదని చెప్పెను'' (మత్తయి 19:4-8).

యేసు ఇంకను మాట్లాడుతూ....

> 'మీ హృదయ కాఠిన్యమును బట్టి మీ భార్యలను విడనాడ మోషే సెలవిచ్చెను, గాని ఆదినుండి ఆలాగా జరుగలేదు''

యేసు ఒకే పదాన్ని రెండుసార్లు సూచిస్తు వాడాడు. ఆదినుండి అనే ఈ మాట పతనావస్థకు చేరిన పాపపు ప్రపంచాన్ని జ్ఞాపకము చేస్తున్నది. పతానానికి ముందు దేవుడు చేసిన మొట్టమొదటి వివాహము ఆయన ప్రణాళికలో నుండి పుట్టుకొచ్చిన ఆదర్శ కుటుంబమని యేసు తెలియ చేస్తున్నాడు. కావున వారిద్దరి విషయములో దేవుని నిర్ణయాత్మక సంకల్పమును గూర్చి మనమ తప్పక ధ్యానించి తెలుసుకోకవాలి. వివిధరకాల అభిప్రాయాలు మన చుట్టూ తిరుగుతున్నాయి గనుక ఈ విషయాన్ని మన మనస్సులో బలముగా ధృఢపరచుకోవాలి.